# 2 రాజులు 9వ అధ్యాయము

1 అంతట ప్రవక్తయగు ఎలీషా ప్రవక్తల శిష్యులలో ఒకనిని పిలువనంపించి అతనితో ఇట్లనెను – నీవు
నడుము బిగించుకొని యీ తైలపుగిన్నె చేతపట్టుకొని రామోత్గిలాదునకు పోయి 2 అచ్చట ప్రవేశించినప్పుడు
నింషీకి పుట్టిన యెహోషాపాతు కుమారుడైన యెహూ యెక్కడ నున్నాడని తెలిసికొని అతనిని దర్శించి, అతని
సహోదరుల మధ్యనుండి అతనిని చాటుగా రప్పించి, లోపలి గదిలోకి అతనిని పిలుచుకొని పోయి3 తైలపుగిన్నె
తీసికొని అతని తలమీద తైలము పోసి – నేను నిన్ను ఇశ్రాయేలుమీద పట్టాభిషిక్తునిగా చేసితినని యెహోవా
సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పి, ఆలస్యము చేయక తలుపుతీసి పారిపొమ్ము. 4 యౌవనుడైన ఆ ప్రవక్త పోవలెనని
బయలుదేరి రామోత్గిలాదునకు వచ్చునప్పటికి సైన్యాధిపతులు కూర్చునియుండిరి. 5 అప్పుడతడు – అధిపతీ,
నీకొక సమాచారము తెచ్చితినని చెప్పగా యెహూ – యిందరిలో అది ఎవరిని గూర్చినదని అడుగగా అతడు –
అధిపతీ నిన్ను గూర్చినదేయనెను; అందుకు యెహూ లేచి యింటిలో ప్రవేశించెను. 6 అప్పుడు ఆ యౌవనుడు
అతని తలమీద తైలము పోసి అతనితో ఇట్లనెను – ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా –
యెహోవా జనులైన ఇశ్రాయేలు వారిమీద నేను నిన్ను పట్టాభిషిక్తునిగా చేయుచున్నాను. 7 కాబట్టి నా సేవకులైన
ప్రవక్తలను హతము చేసినదానిని బట్టియు, యెహోవా సేవకులందరిని హతము చేసినదానిని బట్టియు, యెజెబెలునకు
ప్రతీకారము చేయునట్లు నీవు నీ యజమానుడైన అహాబు సంతతివారిని హతముచేయుము. 8 అహాబు
సంతతివారందరును నశింతురు; అల్పులలోనేమి ఘనులలోనేమి అహాబు సంతతిలో ఏపురుషుడును ఉండకుండ
అందరిని నిర్మూలము చేయుము. 9 నెబాతు కుమారుడైన యరొబాము కుటుంబీకులను అహీయా కుమారుడైన
బయెషా కుటుంబీకులను నేను అప్పగించినట్లు అహాబు కుటుంబీకులను నేను అప్పగించుదును. 10 యెజెబెలు
పాతిపెట్టబడక యెజ్రెయేలు భూభాగమందు కుక్కలచేత తినివేయబడును. ఆ యౌవనుడు ఈ మాటలు చెప్పి
తలుపుతీసి పారిపోయెను? 11 యెహూ బయలుదేరి తన యజమానుని సేవకుల యొద్దకు రాగా ఒకడు – ఏమి
సంభవించినది? ఆ వెఱ్ఱివాడు నీ యొద్దకు వచ్చిన హేతువేమని అతని నడుగగా, అతడు – వానిని వాని మాటలు
మీరెరిగే యున్నారని చెప్పెను. 12 కాబట్టివారు – అదంతయు వట్టిది; జరిగినదానిని మాకు తెలియజెప్పుమనగా
అతడిట్లనెను – నేను నిన్ను ఇశ్రాయేలుమీద పట్టాభిషిక్తునిగా చేయుచున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడని
అతడు నాతో చెప్పెను. 13 అంతట వారు అతివేగిరముగా తమ తమ వస్త్రములను పట్టుకొని మెట్లమీద అతని
క్రిందపరచి బాకా ఊదించి – యెహూ రాజైయున్నాడని చాటించిరి. 14 ఈ ప్రకారము నింషీకి పుట్టిన యెహోషాపాతు
కుమారుడైన యెహూ యెహోరాముమీద కుట్రచేసెను. అప్పుడు యెహోరామును ఇశ్రాయేలువారందరును సిరియా
రాజైన హజాయేలును ఎదిరించుటకై రామోత్గిలాదు దగ్గర కావలియుండిరి. 15 అయితే యెహోరాము సిరియా
రాజైన హజాయేలుతో యుద్ధము చేయుచుండగా సిరియనులవలన తాను పొందిన గాయములను బాగుచేసి
కొనుటకై యెజ్రెయేలు ఊరికి తిరిగి వచ్చియుండెను. అంతట యెహూ – నీకనుకూలమైతే ఈ సంగతి
తెలియబడకుండునట్లు ఈ పట్టణములోనుండి యెవనినైనను యెజ్రెయేలు ఊరికి తప్పించుకొని పోనియ్యకుమని
ఆజ్ఞఇచ్చి 16 రథమునెక్కి, యెజ్రెయేలు ఊరిలో యెహోరాము మంచము పట్టియుండగా అచ్చటికి పోయెను

మరియు యూదారాజైన అహజ్యా యెహోరామును దర్శించుటకై అచ్చటికి వచ్చియుండెను. 17 యెజ్రెయేలు
గోపురముమీద కావలికాడు నిలిచియుండి, యెహూతో కలిసివచ్చుచున్న సైన్యమును చూచి – సైన్యమొకటి నాకు
కనబడుచున్నదని తెలియజెప్పగా యెహోరాము ఒక రౌతును పిలిచి – వారిని ఎదుర్కొనబోయి – సమాధానముగా
వచ్చుచున్నారా అని అడుగుమని చెప్పి, పంపుమని వానితో సెలవిచ్చెను. 18 కాబట్టి యొకడు గుఱ్ఱమెక్కిపోయి
అతనిని ఎదుర్కొని – సమాధనముగా వచ్చుచున్నారా? అని అడుగుమని రాజు నన్ను పంపెననగా యెహూ –
సమాధానముతో నీకేమి పని? నీవు నా వెనుకకు తిరిగిరమ్మని వానితో చెప్పగా ఆ కావలికాడు – పంపబడినవాడు
వారిని కలిసికొనెను గాని తిరిగిరాక నిలచెనని సమాచారము తెలిపెను. 19 రాజు రెండవ రౌతును పంపగా వారు
వారియొద్దకు వచ్చి – సమాధానముగా వచ్చుచున్నారా? అని అడుగుమని రాజు నన్ను పంపెననగా యెహూ–
సమాధానముతో నీకేమిపని ? నా వెనుకకు తిరిగి రమ్మని వానితో చెప్పెను. 20 అప్పుడు కావలికాడు– వీడును
వారిని కలిసికొని తిరిగిరాక నిలిచెను మరియు అతడు వెఱ్ఱి తోలడము తోలుచున్నాడు గనుక అది నింషీకుమారుడైన
యెహూ తోలడమువలెనేయున్నదనెను. 21 రథము సిద్ధముచేయుమని యెహోరాము సెలవియ్యగా వారు అతని
రథము సిద్ధముచేసిరి. అప్పుడు ఇశ్రాయేలురాజైన యెహోరామును యూదారాజైన అహజ్యాయును తమ తమ
రథములనెక్కి యెహూను కలియబోయి యెజ్రెయేలీయుడైన నాబోతు భూభాగమందు అతనిని ఎదుర్కొనిరి. 22
అంతట యెహోరాము యెహూను చూచి – యెహూ సమాధానమా? అని అడుగగా యెహూ – నీ తల్లియైన
యెజెబెలు జారత్వములును చిల్లంగి తనములును ఇంత యపరిమితమైయుండగా సమాధాన మెక్కడనుండి
వచ్చుననెను. 23 యెహోరాము రథము త్రిప్పి – అహజ్యా, ద్రోహము జరుగుచున్నదని అహజ్యాతో చెప్పి
పారిపోయెను. 24 అప్పుడు యెహూ తన బలము కొలది విల్లు ఎక్కుపెట్టి యెహోరామును భుజములమధ్య
కొట్టగా బాణము అతని గుండెగుండ దూసిపోయెను గనుక అతడు తన రథమునందే యొరిగెను. 25 కాగా
యెహూ తన అధిపతియైన బిద్కరును పిలిచి యిట్లనెను – అతని ఎత్తి యెజ్రెయేలీయుడైన నాబోతు భూభాగమందు
పడవేయుము; మనమిద్దరమును అతని తండ్రియైన అహాబు వెనుక గుఱ్ఱములెక్కి వచ్చినప్పుడు యెహోవా అతనిమీద
ఈ శిక్ష మోపిన సంగతి జ్ఞాపకము చేసికొనుము. 26 అప్పుడు యెహోవా సెలవిచ్చినదేమనగా నిశ్చయముగా
నాబోతు రక్తమును వాని కుమారుల రక్తమును నిన్నటి దినమున నేను చూచితిని గనుక ఈ భూభాగమందు నేను
దానికి ప్రతీకారము చేయుదును; ఇదే యెహోవా వాక్కు. కాబట్టి నీవు యెహోవా మాట చొప్పున అతని ఎత్తి యీ
భూభాగమందు పడవేయుము అనెను. 27 యూదారాజైన అహజ్యా జరిగిన దాని చూచి వనములోని నగరి
మార్గముగా పారిపోయెను; అయినను యెహూ అతని తరిమి, రథమునందు అతని హతము చేయుడని ఆజ్ఞ
ఇచ్చెను గనుక వారు ఇబ్లెయాము దగ్గరనున్న గూరునకు పోవు మార్గమదు అతని కొట్టగా అతడు మెగిద్దోకు
పారిపోయి అచ్చట మరణమాయెను. 28 అప్పుడు అతని సేవకులు అతనిని రథము మీద వేసి యెరూషలేమునకు
తీసికొని పోయి దావీదు పురమందు అతని పితరుల సమాధిలో అతని పాతిపెట్టిరి. 29 అహజ్యా అహాబు కుమారుడైన
యెహోరాము ఏలుబడిలో పదకొండవ సంవత్సమందు యూదాను ఏలనారంభించెను. 30 యెహూ యెజ్రెయేలు
ఊరికి వచ్చిన సంగతి యెజెబెలునకు వినబడెను గనుక ఆమె తన ముఖమునకు రంగుపూసికొని శిరోభూషణములు

ధరించుకొని కిటికీలోనుండి కనిపెట్టి చూచుచుండగా 31 యెహూ గుమ్మము ద్వారా ప్రవేశించెను. ఆమె అతనిని
చూచి – నీ యజమానుని చంపినవాడా, జిమ్రీ వంటివాడా, నీవు సమాధానముగా వచ్చుచున్నావా అని అడుగగా
32 అతడు తలయెత్తి కిటికీ తట్టు చూచి – నా పక్షమందున్న వారెవరని అడుగగా ఇద్దరు ముగ్గురు పరిచారకులు
పైనుండి తొంగిచూచిరి. 33 – దీనిని క్రిందపడద్రోయుడని అతడు చెప్పగా వారు దానిని క్రిందికి పడద్రోసినందున
దాని రక్తములో కొంతగోడమీదను గుఱ్ఱములమీదను చిందెను. మరియు గుఱ్ఱములచేత అతడు దానిని
త్రొక్కించెను. 34 అతడు లోపల ప్రవేశించి అన్నపానములు చేసిన తరువాత – ఆ శాపగ్రస్తురాలు రాజకుమార్తె
గనుక మీరు వెళ్లి దానిని కనుగొని పాతిపెట్టుడని ఆజ్ఞ ఇయ్యగా 35 వారు దానిని పాతిపెట్ట బోయిరి; అయితే
దాని కపాలమును పాదములును అరచేతులును తప్ప మరి ఏమియు కనబడలేదు. 36 వారు తిరిగి వచ్చి అతనితో
ఆ సంగతి తెలియజెప్పగా అతడిట్లనెను – ఇది యెజెబెలని యెవరును గుర్తుపట్టలేకుండ యెజ్రెయేలు భూభాగమందు
కుక్కలు యెజెబెలు మాంసము తినును. 37 యెజెబెలు యొక్క కళేబరము యెజ్రెయేలు భూభాగమందున్న పెంటవలె
నుండును అని తన సేవకుడును తిష్బీయుడునగు ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చి మాట చొప్పున యిది
జరిగెను.

# 2 Kings 9

*Elisha sends to anoint Jehu.*

1 And Elisha the prophet called one of the children of the prophets, and said unto him, Gird up thy loins, and take this box of oil in thine hand, and go to Ramothgilead:

2 And when thou comest thither, look out there Jehu the son of Jehoshaphat the son of Nimshi, and go in, and make him arise up from among his brethren, and carry him to an inner chamber;

3 Then take the box of oil, and pour it on his head, and say, Thus saith the LORD, I have anointed thee king over Israel. Then open the door, and flee, and tarry not.

4 So the young man, even the young man the prophet, went to Ramothgilead.

5 And when he came, behold, the captains of the host were sitting; and he said, I have an errand to thee, O captain. And Jehu said, Unto which of all us? And he said, To thee, O captain.

6 And he arose, and went into the house; and he poured the oil on his head, and said unto him, Thus saith the LORD God of Israel, I have anointed thee king over the people of the LORD, even over Israel.

7 And thou shalt smite the house of Ahab thy master, that I may avenge the blood of my servants the prophets, and the blood of all the servants of the LORD, at the hand of Jezebel.

8 For the whole house of Ahab shall perish: and I will cut off from Ahab him that pisseth against the wall, and him that is shut up and left in Israel:

[9]And I will make the house of Ahab like the house of Jeroboam the son of Nebat, and like the house of Baasha the son of Ahijah:

[10]And the dogs shall eat Jezebel in the portion of Jezreel, and there shall be none to bury her. And he opened the door, and fled.

*Jehu and the captains.*

[11]Then Jehu came forth to the servants of his lord: and one said unto him, Is all well? wherefore came this mad fellow to thee? And he said unto them, Ye know the man, and his communication.

[12]And they said, It is false; tell us now. And he said, Thus and thus spake he to me, saying, Thus saith the LORD, I have anointed thee king over Israel.

[13]Then they hasted, and took every man his garment, and put it under him on the top of the stairs, and blew with trumpets, saying, Jehu is king.

[14]So Jehu the son of Jehoshaphat the son of Nimshi conspired against Joram. (Now Joram had kept Ramothgilead, he and all Israel, because of Hazael king of Syria.

[15]But king Joram was returned to be healed in Jezreel of the wounds which the Syrians had given him, when he fought with Hazael king of Syria.) And Jehu said, If it be your minds, then let none go forth nor escape out of the city to go to tell it in Jezreel.

*Joram and Ahaziah slain by Jehu.*

[16]So Jehu rode in a chariot, and went to Jezreel; for Joram lay there. And Ahaziah king of Judah was come down to see Joram.

[17]And there stood a watchman on the tower in Jezreel, and he spied the company of Jehu as he came, and said, I see a company. And Joram said, Take an horseman, and send to meet them, and let him say, Is it peace?

[18]So there went one on horseback to meet him, and said, Thus saith the king, Is it peace? And Jehu said, What hast thou to do with peace? turn thee behind me. And the watchman told, saying, The messenger came to them, but he cometh not again.

[19]Then he sent out a second on horseback, which came to them, and said, Thus saith the king, Is it peace? And Jehu answered, What hast thou to do with peace? turn thee behind me.

[20]And the watchman told, saying, He came even unto them, and cometh not again: and the driving is like the driving of Jehu the son of Nimshi; for he driveth furiously.

[21]And Joram said, Make ready. And his chariot was made ready. And Joram king of Israel and Ahaziah king of Judah went out, each in his chariot, and they went out against Jehu, and met him in the portion of Naboth the Jezreelite.

22 And it came to pass, when Joram saw Jehu, that he said, Is it peace, Jehu? And he answered, What peace, so long as the whoredoms of thy mother Jezebel and her witchcrafts are so many?

23 And Joram turned his hands, and fled, and said to Ahaziah, There is treachery, O Ahaziah.

24 And Jehu drew a bow with his full strength, and smote Jehoram between his arms, and the arrow went out at his heart, and he sunk down in his chariot.

25 Then said Jehu to Bidkar his captain, Take up, and cast him in the portion of the field of Naboth the Jezreelite: for remember how that, when I and thou rode together after Ahab his father, the LORD laid this burden upon him;

26 Surely I have seen yesterday the blood of Naboth, and the blood of his sons, saith the LORD; and I will requite thee in this plat, saith the LORD. Now therefore take and cast him into the plat of ground, according to the word of the LORD.

27 But when Ahaziah the king of Judah saw this, he fled by the way of the garden house. And Jehu followed after him, and said, Smite him also in the chariot. And they did so at the going up to Gur, which is by Ibleam. And he fled to Megiddo, and died there.

28 And his servants carried him in a chariot to Jerusalem, and buried him in his sepulchre with his fathers in the city of David.

29 And in the eleventh year of Joram the son of Ahab began Ahaziah to reign over Judah.

*Jezebel eaten by dogs.*

30 And when Jehu was come to Jezreel, Jezebel heard of it; and she painted her face, and tired her head, and looked out at a window.

31 And as Jehu entered in at the gate, she said, Had Zimri peace, who slew his master?

32 And he lifted up his face to the window, and said, Who is on my side? who? And there looked out to him two or three eunuchs.

33 And he said, Throw her down. So they threw her down: and some of her blood was sprinkled on the wall, and on the horses: and he trode her under foot.

34 And when he was come in, he did eat and drink, and said, Go, see now this cursed woman, and bury her: for she is a king’s daughter.

35 And they went to bury her: but they found no more of her than the skull, and the feet, and the palms of her hands.

[36]Wherefore they came again, and told him. And he said, This is the word of the LORD, which he spake by his servant Elijah the Tishbite, saying, In the portion of Jezreel shall dogs eat the flesh of Jezebel:

[37]And the carcase of Jezebel shall be as dung upon the face of the field in the portion of Jezreel; so that they shall not say, This is Jezebel.